# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

## [రెండవ సమావేశము - పదునెనిమిదవ రోజు]

### శుక్రవారము, నవంబరు 28, 2014

[సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది]

[గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు]

MR. SPEAKER: All the Papers are deemed to have been laid on the Table of the House.

**సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు**

(1) A copy of the Statement of Fiscal Policy, as required under Section 5 of the Fiscal Responsibility and Budget Management Act, 2005.

(2) A copy of the Report of the Comptroller and Auditor General of India (General and Social Sector) Report No.1 of 2014 as required under Article 151(2) of the Constitution of India.

(3) A copy of the Report of the Comptroller and Auditor General of India (Revenue Sector) Report No.2 of 2014 as required under Article 151(2) of the Constitution of India.

(4) A copy of the Report of the Comptroller and Auditor General of India (Economic Sector) Report No.3 of 2014 as required under Article 151(2) of the Constitution of India.

(5) A copy of the Report of the Comptroller and Auditor General of India (Revenue Sector) Report No.4 of 2014 as required under Article 151(2) of the Constitution of India.

(6) A copy of the Report of the Comptroller and Auditor General of India (Public Sector Undertakings) Report No.5 of 2014 as required under Article 151(2) of the Constitution of India.

(7) A copy of the Report of the Comptroller and Auditor General of India (Local Bodies) Report No.6 of 2014 as required under Article 151(2) of the Constitution of India.

**ప్రభుత్వ బిల్లు**

**2014, తెలంగాణ ద్రవ్య వినియోగ బిల్లు**
**(2014/ఎల్.ఎ.బిల్లు నెం.3)**
**(ఆమోదించబడినది)**

SRI EATALA RAJENDER (MINISTER FOR FINANCE AND PLANNING): Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Appropriation Bill, 2014."

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Telangana Appropriation Bill, 2014."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

SRI EATALA RAJENDER (MINISTER FOR FINANCE AND PLANNING): Sir, I beg to move:

"That the Telangana Appropriation Bill, 2014 be taken into consideration."

MR. SPEAKER: Motion moved.

Now discussion on the Bill.

మిస్టర్ స్పీకర్: ఈ రోజు సభా వ్యవహారాలను సజావుగా నడిపించుకోవాలి. అన్ని పార్టీలు కూడా సమయ పాలన పాటించాలి. కాంగ్రెస్ పార్టీకి 40నిమిషాలు, టిడిపి పార్టీకి 30 నిమిషాలు, ఇంక పార్టీకి 20, బిజెపి పార్టీకి 15 నిమిషాలు, వైఎస్ఆర్ పార్టీకి 10నిమిషాలు, సిపిఎం పార్టీకి 5 నిమిషాల సమయం, ఈ విధంగా జరిగితేనే అనుకున్న విధంగా బిజినెస్‌ను కంప్లీట్ చేసుకోగలము. అన్ని పార్టీలు కూడా సమయ పాలన పాటించి వలసిందిగా గౌరవసభ్యులకు, గౌరవపార్టీలకు సూచన.

శ్రీ ఈ. దయాకర్ రావు (పాలకుర్తి): అధ్యక్షా, మాకు బడ్జెట్‌లో మాట్లాడే అవకాశం కల్పించలేదు, కావున ఈ విషయంలో అయినా మాకు గంటన్నర సమయం కేటాయించే ప్రయత్నం చేయాలని కోరుకుంటున్నాను.

శ్రీ టి. హరీశ్‌రావు (శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి): బడ్జెట్‌లో తెలుగుదేశం పార్టీ లేకపోవడం, ఆ పార్టీ తమకు తాముగా పాల్గొనకపోవడం అది వారి ఇష్టం మీద ఆధారపడుతుంది, నిన్న రాత్రి 1.30 సమయం వరకు సభ జరిగింది, ప్రతి సభ్యుడికి, అనుమానాలు నివృత్తిచేసే విధంగా మంత్రులందరూ ఉండి రాత్రి 1.00 వరకు సభ జరిగింది. సభ జరగొద్దనేది మా ఉద్దేశ్యం కాదు, మరల మధ్యాహ్నం 2.00 గంటలకు కౌన్సిల్‌లో కూడా అప్రాపియేషన్ బిల్లును పాస్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ రోజు 12.00 గంటల వరకు సభలో మనం మాట్లాడం, 12.00 గంటలనుండి 1.00 వరకు ప్రభుత్వ సమాధానాలు, 1.00 గంటల నుండి 1.30 వరకు క్లారిఫికేషన్లు చేసుకున్నట్లయితే మళ్లీ మధ్యాహ్నం రెండు గంటలకు కౌన్సిల్ బిల్లును పాస్ చేసుకోవాల్సి ఉంటుంది. ప్రభుత్వం ఎంత భాగా చర్చిస్తుందన్న విషయం నిన్న రాత్రి 1.00 వరకు చర్చ జరిగిన దానిని బట్టి తెలుసుకోవచ్చు. నాకు వేరే ఉద్దేశ్యం ఏమీ లేదు, కనుక గౌరవ సభ్యులందరూ మధ్యాహ్నం12.00 వరకు సభ ముగిసే విధంగా కోఆపరేట్ చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: దయాకర్ గారూ మీకు సమయం ఇస్తాము, ఈ బిల్లు ప్రాధాన్యత, రెండవ సభకు వెళ్లవలిసిన అవసరం....

శ్రీ కె. చంద్రశేఖర్ రావు (ముఖ్యమంత్రి): అధ్యక్షా, ఒకటే విషయం భేషజాలు అవసరం లేదు. ఈ రోజు ఎట్టి పరిస్థితులలో సాయంత్రం 4.00 -5.00 గంటలల లోపు ఈ బిల్లు కౌన్సిల్‌లో పాస్ చేసుకొని, గవర్నర్ గారికి సమర్పించాలి, ఇది కాన్స్టిట్యూషనల్ మ్యాండేటరి. రేపు కూడా చర్చించుకునే సమయం ఉంది, మధ్య రాత్రి వరకు కూర్చోని చర్చించండి. ఈ రోజు చివరి రోజని మీరే బిఎసిలో నిర్ణయించడం జరిగింది అధ్యక్షా. ఈరోజే ఖచ్చితంగా బిల్లు కౌన్సిల్‌కు వెళ్లాల్సిన అవసరం ఉన్నది. వీలైనంతవరకు సమయాన్ని అడ్జస్ట్ చేయండి. Let us continue with the dicscussion.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి (హుజూర్‌నగర్): అధ్యక్షా, నూతనంగా ఏర్పడిన తెలంగాణాలో మొట్టమొదటి బడ్జెట్ సమావేశాలలో అప్రాపియేషన్ బిల్లు పై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యావాదాలు. ఇది ఒక చారిత్రాత్మక ఘట్టం. తెలంగాణా నూతన బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు గౌరవ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు గారికి, ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ గారికి శుభాకాంక్షలు. అప్రాపియేషన్ బిల్లు అయినా ఫైనాన్స్ బిల్లు అయినా ఆర్థిక అంశాలతో సమన్వయం కలిగి ఉంటాయి.

తెలంగాణ రాష్ట్ర బిల్లులో, తెలంగాణా ఏర్పాటులో కొన్ని కీలకమైన ఫైనాన్షియల్ విషయాలు ఉన్నందున వాటిని మొదటగా సభ దృష్టికి తెస్తాను. ప్రత్యేక తెలంగాణా రాష్ట్రఏర్పాటులో కీలకపాత్ర వహించిన ఆనాటి కాంగ్రెస్ అధ్యక్షురాలు, యూపిఏ ఛైర్ పర్సన్ శ్రీమతి సోనియాగాంధీ గారు నేను చెప్పే ఈ చారిత్రాత్మక అంశాలలో కీలకపాత్ర వహించారు. తెలంగాణా బిల్లు, డ్రాఫ్ట్ రూపొందించే సంప్రదింపుల కమిటీ విషయంలో ప్రత్యక్షంగా పాల్గొన్నాను. హైదరాబాద్ విషయంలో ఎటువంటి ఆర్థిక ఆంక్షలు లేకుండా తెలంగాణా ఏర్పాటుకు తుది నిర్ణయం శ్రీమతి సోనియా గాంధీ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ నగరం, చుట్టుప్రక్కల ప్రాంతాలు మాత్రమే అభివృద్ధి జరిగినందున హైదరాబాద్‌ను తెలంగాణాకు ఇవ్వడం భావ్యం కాదని సీమాంధ్రులు ఎంతగానో అడిగారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ చుట్టుప్రక్కల